# ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తి



ఈవీఎంల తరలింపు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 22 : సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన ఈవీఎంల తరలింపు ప్రక్రియ ఆదివారం పూర్తయ్యింది. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల తరలింపు ప్రక్రియ సాఫీగా ముగిసింది. రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈసీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఆర్మూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రాజేంద్రకుమార్,రాజాగౌడ్, భుజంగరావు, వినోద్‌కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షకీల్‌కు మహిళల మద్దతు



ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

రెంజల్, అక్టోబర్ 22 : మండలంలోని దండిగుట్ట గ్రామ మహిళలు బోధన్ ఎమ్మెల్యే షకీల్‌ను మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించేందుకు కలిసికట్టుగా పాటుపడతామని స్పష్టం చేశారు. సర్పంచ్ ముళ్లపూడి శ్రీదేవీకృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన మండల మహిళా ప్రజాప్రతినిధుల అత్యవసర సమావేశానికి ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా హాజరయ్యారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన మ్యానిఫెస్టోను గడపగడపకూ చేరవేస్తామని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ముందు చేస్తున్న జిమ్మిక్కులను ఎండగడతామన్నారు. షకీల్ గెలుపునకు కృషి చేస్తున్న దండిగుట్ట మహిళలకు ఎమ్మెల్యే షకీల్ సతీమణి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు భూమారెడ్డి, సర్పంచులు రమేశ్‌కుమార్, గణేశ్‌నాయక్, సాయిలు, కాశం నిరంజని, జమున, సునీత, రొడ్డ విజ యా లింగం, ఎంపీటీసీ గంగాలత, నాయకులు రఫీక్, రాఘవేందర్, విజయ్,భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లలో ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ బృందాల తనిఖీలు

## అక్రమంగా తరలిస్తున్న లిక్కర్, బెల్లం పట్టివేత



స్వాధీనం చేసుకున్న లిక్కర్ బాటిళ్లు

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 22 : నిజామాబాద్ ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ ఆధ్వర్యంలో రైళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు రైల్వే ఎస్సై తాను నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం నిజామాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో అక్రమంగా తరలిస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లను పట్టుకున్నట్లు తెలిపారు. వీటిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జి.సుధాకర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే మహారాష్ట్రలోని ముంబై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న దేవగిరి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో సారాయి తయారు చేసేందుకు వినియోగించే బెల్లంతో పాటు స్ఫటికను సైతం సీజ్ చేసినట్లు తెలిపారు. వీటి విలువ రూ.15,830 ఉంటుందని, స్వాధీనం చేసుకున్న లిక్కర్‌ను ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

# మహారాష్ట్ర సరిహద్దులో తనిఖీలు ప్రారంభం

రెంజల్, అక్టోబర్ 22: మహారాష్ట్ర సరిహద్దులోని ధర్మాబాద్ తాలుకా బెల్లూర్ గ్రామ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించేందుకు చెక్ పోస్టును ప్రారంభించినట్లు ధర్మాబాద్ ఎస్సై అభిషేక్ షిండే ఆదివారం తెలిపారు. జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తెలంగాణలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చెక్‌పోస్టు ఎన్నికల కోడ్ ముగిసే వరకు కొనసాగుతుందని ఎస్సై పేర్కొన్నారు.



బెల్లూర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ధర్మాబాద్ పోలీసులు

# మేమంతా బాజిరెడ్డి గోవర్ధన్ వెంటే..

## వడ్డెర కులస్తుల ఏకగ్రీవ తీర్మానం

ఇందల్వాయి, అక్టోబర్ 22 : మండలంలోని గౌరారం గ్రామపరిధిలోని వడ్డెర సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మాన కాపీని డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్‌కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తున్నదని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో పట్టుబడుతున్న నగదు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 22 : ఎన్నికల సందర్భంగా డబ్బు పంపిణీని నియంత్రించాలని ఎన్నికల కమిషన్ జారీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీని విస్తృతం చేశారు. ఇందులో భాగంగా ఎల్లారెడ్డి మండలంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేస్తుండగా రూ.లక్షా 47 వేల 500 లభించినట్లు ఎల్లారెడ్డి ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఎల్లారెడ్డి నుంచి బాన్సువాడ వెళ్లే దారిలో తిమ్మారెడ్డి శివారులోని రామలింగం బావి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఉదయం ఏడు గంటల సమయంలో కారులో నగదు లభించినట్లు తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బోధన్ రూరల్ : తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో సాలూరా చెక్‌పోస్ట్ వద్ద మహారాష్ట్ర నుంచి రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న కారును బోధన్ రూరల్ పోలీసులు తనిఖీచేయగా, అందులో ఆధారాలు లేని రూ.1,11,500 నగదు పట్టుబడింది. నగదును తదుపరి చర్యల కోసం ఎస్ఎస్‌టీ టీమ్‌కు అప్పగించినట్లు బోధన్ రూరల్ ఎస్సై తెలిపారు.



ఎల్లారెడ్డిలో నగదును స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★LAB TECHNICIANS/ NIGHT DUTY LAB TECHNICIANS, Contact No.98481 75581, 93466 05125

NTZ-308993

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
" మేరు మూర్తి " ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును
సెల్ : 91827 77590

**PLOT FOR SALE**

★Nizamabad, Near Water Tank, Laxmi Priya Nagar, Behind Vijay Public School 220 Sq.yds. Open Plot for Sale. Call: 9848891372, 9423451827, 8247454964.

NT-477

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.